ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 229 గురువారం 06 - 08 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 229 Thursday 06 - 08 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


### తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్
# డయల్ 112తో అన్ని సేవలు

- ఒకే నంబర్‌తో పోలీస్, అంబులెన్స్, ఫైర్ సేవలు
- హైదరాబాద్‌లో కొత్త కాల్ సెంటర్‌ను ప్రారంభించిన డీజీపీ
- కాలర్ లొకేషన్‌ను గుర్తించి వెంటనే ఆయా సేవలకు సమాచారం
- సమీప బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకునేలా చర్యలు
- ఏడాది పొడవునా 24 గంటలు 112 సేవలు అందుబాటులో
- అత్యవసర సేవల్లో ఏఐ వినియోగాన్ని పెంచనున్నట్లు డీజీపీ వెల్లడి




**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 05 :** తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు.కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు.ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు.డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింత విస్తృతంగా వినియోగించి - మిగతా 2 లో



### చంద్రబాబుతో రేవంత్
# కుమ్మక్కయ్యారా?

- మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు
- సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?
- సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 05 :** కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను - మిగతా 2 లో

### సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు
# ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్



- ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్
- రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు
- యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం

**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 05 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని - మిగతా 2 లో

### 2028 నాటికి
# పాలిమర్ నోట్లు



- ప్రస్తుతం క్షేత్రస్థాయి పరీక్షలు కొనసాగుతున్నాయని వెల్లడి
- రూ.10, రూ.20 నోట్లతో పైలట్ ప్రాజెక్టు
- పూర్తిగా పరిశీలించిన తర్వాతే మార్కెట్లోకి తీసుకొస్తామన్న గవర్నర్
- పాలిమర్ నోట్లు ఎక్కువకాలం మన్నుతాయన్న ఆర్‌బీఐ
- కాగితపు నోట్లను పూర్తిగా తొలగించే ప్రతిపాదన లేదన్న కేంద్రం

**వార్త సంధ్య,ఢిల్లీ, ఆగస్టు 05 :** భారత్‌లో పాలిమర్ కరెన్సీ నోట్లను 2028 ఆర్థిక సంవత్సరం నాటికి చలామణిలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు - మిగతా 2 లో

### ఇరాన్‌కు ట్రంప్
# ఘాటు హెచ్చరికలు



- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- అమెరికాతో చర్చలు జరగడం లేదంటూ ఇరాన్ ఖండన
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు
- హోర్ముజ్ జలసంధి భవిష్యత్తుపై కొనసాగుతున్న అనిశ్చితి


**వార్త సంధ్య,ఢిల్లీ, ఆగస్టు 05 :** హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో - మిగతా 2 లో

# మోదీకి క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్!



- ప్రధాని మోదీ పోస్టు తొలగింపు వివాదం తర్వాత మెటా గ్లోబల్ అధికారులతో కేంద్రం కీలక సమావేశం
- చిన్నారుల దుర్వినియోగ కంటెంట్, డీప్‌ఫేక్‌లు, ప్లాట్‌ఫామ్ నిర్వహణలో లోపాలపై క్షమాపణ చెప్పినట్లు ప్రభుత్వ వర్గాల వెల్లడి

**వార్త సంధ్య,ఢిల్లీ, ఆగస్టు 05 :** దేశంలో ఇటీవల చోటుచేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తొలగింపు వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మెటా సంస్థ మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చిన్నారుల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్ (సీఎస్ఏఎం), డీప్‌ఫేక్‌లు, అలాగే ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లపై క్షమాపణలు తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది.ప్రభుత్వ వర్గాల - మిగతా 2 లో



### 20 నిమిషాల్లో
# ఏడు పేలుళ్లు

- దుబాయ్‌లో ఉద్రిక్త పరిస్థితులు
- దుబాయ్ జెబెల్ అలీ ప్రాంతంలో వరుస పేలుళ్లు
- 20 నిమిషాల్లో ఏడు పేలుళ్లు జరిగినట్లు సమాచారం
- పేలుళ్లకు గల కారణంపై ఇంకా లేని స్పష్టత
- పోర్టు సమీపంలో భారీ అగ్నిప్రమాదం
- హౌతీల దాడి అయ్యుండొచ్చన్న ప్రచారం
- ఘటనపై యూఏఈ దర్యాప్తు

**వార్త సంధ్య,ఢిల్లీ, ఆగస్టు 05 :** యూఏఈలోని దుబాయ్ జెబెల్ అలీ పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వరుస పేలుళ్లు సంభవించాయి. కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఏడు పేలుళ్లు చోటుచేసుకున్నట్టు ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ - మిగతా 2 లో

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు!

- కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు
- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ



**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 05 :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం - మిగతా 2 లో

### విశాఖ రూపురేఖలు మార్చే
# మాస్టర్ ప్లాన్

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి



**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 05 :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు - మిగతా 2 లో

# అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

- డీఎస్సీపై నారా లోకేశ్
- ఏపీ టెట్ ప్రారంభం
- అభ్యర్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు
- ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచన
- టెట్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్
- డిసెంబర్‌లో డీఎస్సీ పరీక్షలు



**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 05 :** ఆంధ్రప్రదేశ్‌లో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' (టెట్) నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఏఐ యుగంలో విద్యార్థి నైపుణ్యాలే భవిష్యత్తుకు భరోసా

**ఏఐని ఉపయోగించగల విద్యార్థికే భవిష్యత్తులో అవకాశాల తలుపులు తెరుచుకుంటాయి**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ వేగంగా విస్తరిస్తోంది. చదువు, ఉద్యోగం, వ్యాపారం, సమాచార వినియోగం అన్నింటిలోనూ ఏఐ ప్రభావం కనిపిస్తోంది. ఈ మార్పును చూసి విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు; కానీ నిర్లక్ష్యం చేయడం మాత్రం ప్రమాదకరం.ఇప్పటి విద్యార్థి కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కావడం సరిపోదు. ఏఐ ఇచ్చే సమాచారాన్ని అర్థం చేసుకోవడం, దానిని పరిశీలించడం, తప్పు సమాచారాన్ని గుర్తించడం, సొంతంగా ఆలోచించడం వంటి నైపుణ్యాలు అవసరం. ఎవరైనా ఏఐని వాడవచ్చు. కానీ ఏఐని సరైన రీతిలో ఉపయోగించగలిగేవారే ముందుంటారు.ఈ యుగంలో ముఖ్యంగా క్రిటికల్ థింకింగ్, సమాచార విశ్లేషణ, కమ్యూనికేషన్, డిజిటల్ లిటరసీ, సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత వంటి నైపుణ్యాలు అత్యంత ముఖ్యమైనవి. ఒక సమాధానాన్ని గుడ్డిగా నమ్మే తరం కాకుండా, ప్రశ్నించే తరం ఎదగాలి. అదే నిజమైన విద్య.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఈ మార్పును అర్థం చేసుకోవాలి. మంచి ఫోన్ లేదా ఇంటర్నెట్ ఉన్నంత మాత్రాన భవిష్యత్తు రాదు. దానిని ఎలా ఉపయోగించాలో తెలిసినప్పుడే ప్రయోజనం ఉంటుంది. ఏఐని భయపడకుండా, దానితో కలిసి నేర్చుకునే ధోరణి పెరగాలి. స్కూల్ స్థాయి నుంచే ప్రాక్టికల్ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి.విద్యార్థులు ఈ రోజే నేర్చుకునే నైపుణ్యాలే రేపటి ఉద్యోగ భద్రతకు పునాది. ఏఐ యుగంలో మార్కులు మాత్రమే కాదు, ఆలోచన, అభ్యాసం, అనువర్తనం కూడా అవసరం. ఈ సత్యాన్ని విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ గుర్తించాలి. అప్పుడే మారుతున్న ప్రపంచంలో యువత వెనుకబడకుండా ముందుకు సాగుతుంది.


**పి. అమీర్ బాషా**

**జర్నలిస్ట్ రాయదుర్గం, అనంతపురం జిల్లా**

**సెల్: 9866447274**


## అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి -** ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెట్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.ఇచ్చిన హామీ ప్రకారమే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకు తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.


## 2028 నాటికి పాలిమర్ నోట్లు

**మొదటిపేజీ తరువాయి -** ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ప్రస్తుతం పాలిమర్ నోట్లపై క్షేత్రస్థాయి పరీక్షలు కొనసాగుతున్నాయని చెప్పారు.ద్రవ్య విధాన సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన మల్హోత్రా.. మార్కెట్‌లోకి తీసుకొచ్చే ముందు పాలిమర్ నోట్ల పనితీరును పూర్తిగా పరిశీలిస్తామని వెల్లడించారు. ఫలితాలను విశ్లేషించిన తర్వాతే విస్తృత స్థాయిలో చలామణిపై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవల రూ.10, రూ.20 విలువైన పాలిమర్ నోట్ల క్షేత్రస్థాయి పరీక్షలకు ఆర్‌బీఐ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో విలువలో 100 కోట్ల నోట్లు విడుదల చేసి వాటి మన్నిక, భారత వాతావరణ పరిస్థితులకు అనుకూలతను పరిశీలించనున్నారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువకాలం మన్నుతాయని ఆర్‌బీఐ పేర్కొంది. వీటిలో పారదర్శక విండోలు, అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కూడా ఉపయోగపడతాయని తెలిపింది.అయితే ప్రస్తుతం కాగితపు నోట్లను పూర్తిగా తొలగించే ప్రతిపాదన లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్లు ప్రవేశపెడితే అవి ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లతో పాటు చలామణిలో కొనసాగనున్నాయి.

## ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

**మొదటిపేజీ తరువాయి -** ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు.అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు.దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.

## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్.. డయల్ 112తో అన్ని సేవలు




**మొదటిపేజీ తరువాయి -** అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

## విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్




**మొదటిపేజీ తరువాయి -** సాగుతోంది.ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు.'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు.ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు



**మొదటిపేజీ తరువాయి -** సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు.గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

## 20 నిమిషాల్లో ఏడు పేలుళ్లు




**మొదటిపేజీ తరువాయి -** ఘటనతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.జెబెల్ అలీ నౌకాశ్రయం సమీపంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఈ పేలుళ్లు జరిగినట్లు సమాచారం. ఇంధన నిల్వలు, సరకు రవాణాకు ఇది కీలక కేంద్రంగా గుర్తింపు పొందింది. అయితే పేలుళ్లకు కారణం ఏమిటన్న విషయంపై యూఏఈ అధికారులు ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టంపై కూడా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. పేలుళ్ల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో ఘటనను చిత్రీకరిస్తున్న ఇద్దరిని యూఏఈ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.ఈ పేలుళ్లు యెమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణుల వల్లే జరిగాయని మెహర్ వార్తా సంస్థ పేర్కొంది. మరోవైపు, పలుసార్లు పేలుళ్ల శబ్దాలు వినిపించిన విషయాన్ని యూఏఈ మీడియా ధ్రువీకరించినా, వాటికి కారణంపై ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.నాసా థర్మల్ ఇమేజరీలో జెబెల్ అలీ పోర్టు సమీపంలోని ఓ గిడ్డంగిలో భారీ అగ్నిప్రమాదం నమోదైనట్టు స్థానిక మీడియా తెలిపింది. ఆ ప్రాంతంలో ఇంధన నిల్వలు ఉండటంతో పేలుళ్ల తర్వాత మంటలు చెలరేగినట్టు భావిస్తున్నారు.అదే సమయంలో యెమెన్ రాజధాని సనాలో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించినట్టు సమాచారం. అవి వైమానిక దాడుల ఫలితమా, లేక అక్కడి నుంచి క్షిపణులు ప్రయోగించారా అన్న అంశంపై స్పష్టత లేదు.జెబెల్ అలీపై యెమెన్ హౌతీ తిరుగుబాటు దారులు దాడి చేసి ఉండొచ్చని కొన్ని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ ఘటనకు తామే కారణమని హౌతీలు ప్రకటించలేదు. యూఏఈ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ చేయలేదు.ఇరాన్‌కు సంబంధించిన ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఘటనకు అసలు కారణంపై యూఏఈ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మోదీకి క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్!

**మొదటిపేజీ తరువాయి -** సమాచారం ప్రకారం, ఆ సమావేశంలో మెటా బృందానికి భారత చట్టాల ప్రకారం సోషల్ మీడియా సంస్థల బాధ్యతలను స్పష్టంగా వివరించారు. కంటెంట్‌ను ఎవరికీ చూపించాలనే విషయంలో మెటా స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నందున, తమను పూర్తిగా ఇంటర్మీడియరీగా పరిగణించలేమని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సమాచార సాంకేతిక చట్టంలోని 'సేఫ్ హార్బర్' రక్షణ వర్తించదని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.సమావేశంలో మెటా ప్రతినిధులు కొన్ని రకాల కంటెంట్‌ను ప్రోత్సహించేందుకు భారీగా నిధులు ఖర్చు చేసిన విషయాన్ని అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాంటి చర్యలపై విచారం వ్యక్తం చేస్తూ, జరిగిన పొరపాట్లకు క్షమాపణలు చెప్పినట్లు సమాచారం. మెటా గ్లోబల్ అఫైర్స్ అధికారి జోయెల్ కాప్లన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం వారు ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి చేసిన వీడియో సందేశం ఫేస్‌బుక్‌లో కొంతసేపు అందుబాటులో లేకపోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పేపర్ లీకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని పేర్కొన్న ఆ పోస్టును మెటా తొలుత తొలగించి, అనంతరం తిరిగి పునరుద్ధరించింది. దీనిని సాంకేతిక లోపంగా మెటా వివరణ ఇచ్చినా, ఆ వివరణ సంతృప్తికరంగా లేదని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.ఇన్‌స్టాగ్రామ్‌లో చెల్లింపు ప్రకటనల రూపంలో చిన్నారుల లైంగిక దుర్వినియోగ కంటెంట్ వ్యాప్తి చెందిన అంశంపైనా ప్రభుత్వం ఇటీవల మెటాకు నోటీసులు జారీ చేసింది. ఆ అంశంపై తీసుకున్న చర్యలేమిటి, డీప్‌ఫేక్‌లు వంటి కృత్రిమ మేధ ఆధారిత తప్పుడు సమాచారాన్ని అరికట్టేందుకు ఎలాంటి వ్యవస్థలు అమల్లో ఉన్నాయనే విషయాలను సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించినట్లు సమాచారం. ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచంలో అగ్రగామి సాంకేతిక సంస్థగా ఉన్న మెటా ఇలాంటి సమస్యలను సమర్థంగా ఎదుర్కొనే సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలని అన్నారు. అయినప్పటికీ కొన్ని అంశాల్లో ఎందుకు వైఫల్యాలు చోటుచేసుకున్నాయో తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.భారత చట్టాలకు అనుగుణంగా సోషల్ మీడియా సంస్థలు ఎలా వ్యవహరించాలి, చట్టపరమైన నిబంధనలను ఎలా అమలు చేస్తాయి అనే విషయంలో స్పష్టమైన అవగాహన ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా ప్రముఖ ప్రజాప్రతినిధులు, ధ్రువీకరించిన ఖాతాల నుంచి వచ్చే పోస్టులను తొలగించే ముందు అదనపు భద్రతా చర్యలు ఉండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం నొక్కిచెప్పింది. ప్రభుత్వ వర్గాల ప్రకారం, ఇది కేవలం సాంకేతిక సమస్య మాత్రమే కాకుండా జాతీయ భద్రత, ప్రజా శాంతి భద్రతలకు సంబంధించిన అంశంగా కూడా పరిగణిస్తున్నారు. మెటా అల్గారిథమ్ ఎలా పనిచేస్తుంది, కంటెంట్ ప్రాధాన్యతను ఏ ప్రమాణాల ఆధారంగా నిర్ణయిస్తుంది, అల్గారిథమిక్ పక్షపాతం ఉందా లేదా అనే అంశాలపై కూడా కేంద్రం వివరణ కోరింది.ఈ వివాదం అనంతరం ప్రధాని మోదీతో పాటు ఇతర ప్రముఖుల సోషల్ మీడియా పోస్టులపై అదనపు పర్యవేక్షణ చేపడుతున్నట్లు మెటా కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలిపింది. సీనియర్ అధికారుల పలు స్థాయిల పరిశీలన తర్వాతే అలాంటి పోస్టులపై చర్యలు తీసుకునేలా కొత్త భద్రతా వ్యవస్థను అమలు చేసినట్లు సంస్థ వివరించింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ ప్రసంగానికి సంబంధించిన ఫేస్‌బుక్ పోస్టు తొలగింపు ఘటనపై పార్లమెంటు ప్యానెల్ కూడా తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పకపోతే ఆయనకు ప్రస్తుతం ఉన్న చట్టపరమైన రక్షణను ఉపసంహరించే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. అయితే ఆ అంశంపై ఇప్పటివరకు మెటా నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్



**మొదటిపేజీ తరువాయి -** కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది.2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

## చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు.చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.



RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య

జనరల్ న్యూస్

గురువారం
06 - 08 - 2026



## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించాలి

ఖమ్మం జిల్లాలో మూడు ఎస్టీ నియోజకవర్గాలు పెరిగే ఛాన్స్

గిరిజన భవన్ లో జరిగిన జిల్లా సదస్సులో ప్రసంగిస్తున్నయాఖీ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్

వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ గారిపై నరేష్ కుమార్ ప్రశంసల వర్షం

గిరిజన చట్టాలు యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి

జనాభా ప్రకారం రిజర్వేషన్ 7.5 నుంచి 14% పెంచాలి



**సింగరేణి కారేపల్లి (వార్త సంధ్య ):** ఆగస్టు 5ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్స్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావట్ లక్ష్మణ్ నాయక్ రామారావు సిపిఎం వైరా నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్రం నాయక్ బాలాజీ నాయక్ జిల్లాలో వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ జంగిల్ జమిన్ స్వయం పాలనా హక్కుల పై పోరాడుదాం భూక్యా శివ నాయక్

**సింగరేణి (కారేపల్లి)ప్రతినిధి ఆగస్టు 5(వార్త సంధ్య ) :** సింగరేణి మండలం జల్. జంగిల్. జమీన్ స్వయం పాలన హక్కుల కోసం పోరాడుదాం 1/70 పేసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి టైగర్ జోన్లను. టైగర్ కాడిడార్ల నేషనల్ పార్కులు అభయ రన్యాలు . బొగ్గు ఇతర గనుల పేరుతో జాతీయ రహదారులు. రిజర్వాయర్ల పేరుతో ప్రభుత్వమే ఆదివాసులను నిర్వాసితులను చేయడం మానుకోవాలి షెడ్యూల్ 5 ఆదివాసి. గిరిజన ప్రాంతాల్లో బహుళ జాతి కంపెనీల మైనింగ్ నిలిపివేయాలి ఖూ× శిమీరి న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి బుక్య శివ నాయక్ కారేపల్లి మండల కేంద్రంలోని గల పోలంపల్లి పంచాయతీలో గల కార్మికులతో ప్రపంచ ఆదివాసి పోరాట దినాన్ని వారోత్సవంలో భాగంగా కార్మికులతో మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అశోక్ అన్న వర్గం వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ.. 1982 సంవత్సరం ఆగస్టు 9 నా. జెనీవా తో ఐక్య రాజ్యసమితి ఆదివాసి హక్కుల కోసం మానవ హక్కుల మేధావులతో అంతర్జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది ఈ తీర్మానం ద్వారా ప్రతి సంవత్సరం ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దీనంగా



ప్రకటించింది. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా మనం జరుపుకుంటున్న ఏజెన్సీ ప్రాంత చట్టాలను కొల్ల గొడుతూ అడవి బిడ్డలకు ఉద్యోగాలు దక్కకుండా కేంద్ర రాష్ట్ర మొత్తం లాక్కోవడానికి దశలవారీగా కుట్రలు పన్నుతున్నారు గిరిజనులను కోసం ప్రభుత్వాలు చేసిన టువంటి చట్టాలు జీవోలు మొత్తాన్ని మార్చడానికి ఏజెన్సీ ప్రాంత గిరిజన నేత్రలు సిద్ధపడుతున్నారు కొంతమంది చట్టం తెలియని గిరిజన నేతలు నియోజకవర్గాల పూన విభజనలో ఏజెన్సీ ప్రాంతాల్లో బీసీ ఎస్సీ ఓసి కేటగిరీల రీజోడు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి ఆరాట పడుతున్నారు. కొత్తగూడెం. ఇల్లందు. కోయగూడెం. మణుగూరు. సింగరేణి బొగ్గు గనులను కేటీపీఎస్. స్పాంజ్ ఐరన్. ఇండియన్ టబాకో కార్పొరేషన్ ఐ టి సి మాదారం డోలమెంట్. నవభారత్. వంటి పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ కార్పొరేట్ సంస్థలో మొత్తం ఉద్యోగ ఉపాధి రంగాల్లో గిరిజన నేత్రులే లబ్ధి పొందుతూ విపరీతంగా ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు వచ్చి ఏజెన్సీలో సర్వహక్కులు పొందటానికి అమాయక ఆదివాసులను లంబాడా బిడ్డలను అనగా కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ధ్వజం ఎత్తారు.... సింగరేణి మండలం ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున ఇక్కడ 1/70 ఎల్ టి ఆర్ పేసా చట్టం అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ / ఆర్ ఓ ఎఫ్ పూర్తి స్థాయిలో అమలులో ఉన్నాయని తెలిపారు అయినప్పటికీ గిరిజన నేత్రలు ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ ఆదివాసుల లంబాడ బిడ్డల భూములను ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు అని అన్నారు అలాగే మండల కేంద్రం నుండి పెట్రోల్ బంక్ వరకు ఒక్క గుంట భూమి 10 లక్షల నుండి 15 లక్షల వరకు కొనుగోలు అమ్మకాలు జరుగుతున్నాయని ఇది చట్ట విరుద్ధమని ఆరోపించారు.

## కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయి
## గ్రామ శాఖ అధ్యక్షుడు కోటేశ్వరరావు



**చంద్రుగొండ ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** చంద్రుగొండ మండలంలోని వ్యవసాయ సహకార సంఘాల పదవుల నియామకాలపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో రావికంపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగినబోయిన కోటేశ్వరరావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ, కష్టపడి పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు దక్కాలని అన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఆయన మాటకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో కొందరు ఆదినారాయణ ఓటమి కోసం ప్రయత్నించినా ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం వారిని కూడా కలుపుకొని ముందుకు వెళ్లాలనే ప్రయత్నం ఎమ్మెల్యే చేశారని, అయినప్పటికీ కొందరు బీఆర్ఎస్‌తో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని అన్నారు. ప్రజలందరినీ ఆదరించే నాయకుడు జారె ఆదినారాయణ అని కొనియాడిన కోటేశ్వరరావు, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించే నాయకత్వం ఆయనదేనని చెప్పారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల్లో గుర్తుండిపోయే అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

## గుర్రాయిగూడెం రహదారిపై నీరు నిల్వ...

తీవ్ర ఆందోళనలో గ్రామస్థులు



**చంద్రుగొండ ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** చంద్రుగొండ మండలంలోని గుర్రాయిగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాకుండా, పాఠశాల విద్యార్థులు, రైతులు, స్థానిక ప్రజలు నిత్య ప్రయాణంలో ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం గ్రామస్తులు రహదారి వద్దకు చేరుకుని పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో ప్రతి ఏడాది ఇదే సమస్య పునరావృతమవుతోందని, నీరు సకాలంలో బయటకు వెళ్లేలా డ్రైనేజీ సదుపాయం కల్పించి రహదారిని శాశ్వతంగా మరమ్మతు చేయాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో తెలంగాణలో పలు ప్రాంతాల్లో నీటి నిల్వలు, రహదారి అంతరాయాలు నమోదవుతున్న నేపథ్యంలో ఇలాంటి సమస్యలకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పంట పొలాలకు వెళ్లే దారి అధ్వాన్నం..

పంచాయతీ అధికారులు స్పందించాలంటూ రైతుల ఆవేదన



**చంద్రుగొండ ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో గోదా వీర మోహన్‌రావు ఇంటి నుంచి పంట పొలాలకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని వర్షాకాలంలో బురదమయంగా మారింది. ఈ మార్గంలో వాహనాలు వెళ్లడం మాట అటుంచితే, కాలినడకన కూడా ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ రైతులు, వ్యవసాయ కూలీలు ఈ దారినే పొలాలకు వెళ్లాల్సి వస్తుండగా, రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా రాకపోకలు కష్ట సాధ్యంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజలకు అత్యవసరంగా అవసరమైన మౌలిక వసతులకే ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణికి శ్రీమంతం





**చుంచుపల్లి ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రాంపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణి మమతకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ పద్దం జానకి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణికి పండ్లు, పసుపు, కుంకుమ, కొత్త వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రసవానంతరం శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొని గర్భిణికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాజరైన వారికి అల్పాహారం పంపిణీ చేశారు.

## చినుకు పడితే చిత్తడే... బురదలోనే చిన్నారుల చదువు!




**సింగరేణి (కారేపల్లి)ప్రతినిధి ఆగస్టు 5 (వార్త సంధ్య ) :** సింగరేణి మండల కేంద్రం బీసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం చిన్నపాటి వర్షానికే జలమయమవుతోంది. వర్షపు నీరు కేంద్రం చుట్టూ చేరి బురదగా మారడంతో చిన్నారులు, అంగన్వాడి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్వాడి కేంద్రానికి సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోంది. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వెంటనే నీటి నిల్వ తొలగించి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. "చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడి కేంద్రానికి తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి."

## సింగరేణి, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో వృథాగా పోతున్న చెరువు నీరు





**చుంచుపల్లి ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య):** చుంచుపల్లి మండలం పెనగడప గ్రామ పరిధిలోని పెద్ద చెరువు, ఎర్ర చెరువు, చిట్యాల కుంట చెరువుల తూముల షట్టర్లు దెబ్బతినడంతో వర్షపు నీరు భారీగా వృథా అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులు నిండినా, షట్టర్ల మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు నిరంతరం బయటకు వెళ్లిపోతోందని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసి సాగు అవసరాలకు వినియోగించాల్సిన కీలక సమయంలో నీరు వృథా కావడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు ఇరిగేషన్ శాఖ, సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరో పించారు. నీటి వృథాను అరికట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా రాళ్లు, ఇసుక బస్తాలతో తాత్కాలికంగా అడ్డు కునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని తెలిపారు. గతంలో కూడా షట్టర్ల మరమ్మతుల కోసం సింగరేణి పీవో దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కృష్ణారాయుడు చెరువు షట్టర్లను రైతులే సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించుకోవాల్సి వచ్చిందని, ఇది అధికార యంత్రాంగం వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. పెద్ద చెరువు, ఎర్ర చెరువు, చిట్యాల కుంట చెరువుల తూముల షట్టర్లను వెంటనే మరమ్మతులు చేసి వర్షపు నీటి వృథాను అరికట్టాలని, ఇరిగేషన్ శాఖతో పాటు సింగరేణి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

## మూఢనమ్మకాలు వీడి...
## శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగుదాం!



**సింగరేణి ప్రతినిధి ఆగస్టు 5 (వార్త సంధ్య ) :** ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, పేరేపల్లి గ్రామ శివారులో మళ్లన గూడెం స్టేజి వద్ద ప్రజల్లో మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని ప్రోత్సహిస్తూ రాధా రంగా మిత్రమండలి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షరీఫ్ రంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "మూఢనమ్మకాలను కాదు... మానవత్వాన్ని నమ్ముదాం."

## ఖబ్రస్తాన్‌లో పరిశుభ్రత, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈద్గా, ఖబ్రస్తాన్‌లో పరిశుభ్రత పనులు చేపట్టి పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఖలీల్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం కార్పొరేషన్ అధ్యక్షుడు ఎం.డి. ఖాజా బక్ష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఖబ్రస్తాన్‌కు వెళ్లే మార్గంలో పొదలు పెరిగి విషసర్పాలు, విషపూరిత క్రిములు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో వీధి దీపాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించి పరిశుభ్రత పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి కొత్తగూడెం కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ ఖైరుల్లా ఖాన్, షేక్ బాబా, ఎం.డి. అర్మాన్ బక్ష్ తదితర నాయకులు పాల్గొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సుజాత, మేయర్ మూడ్ గణేష్ సమస్యపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మానవత్వం చాటుకున్న నైనిష ఫౌండేషన్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీకి చెందిన దేరంగుల నాగ వర ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి చికిత్స పొందు తున్నారు. కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో ముందుకొచ్చి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైనిష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మట్టపల్లి సాగర్ యాదవ్, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, మాదాడి రాజేష్, పాయం ప్రవీణ్, బత్తిని సుదీప్, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానాన్ని రద్దు చేయాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతి డిమాండ్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** రైతులు ఎరువులను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గంగుల తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులు, కార్మికులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. విద్యార్థులకు పేపర్ లీకేజీలు, కార్మికులకు లేబర్ కోడ్‌లు, ఇప్పుడు రైతులకు యాప్ ఆధారిత ఎరువుల పంపిణీ విధానం తీసుకురావడం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రైతు వద్ద స్మార్ట్‌ఫోన్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉండదని, యాప్ ఆధారిత విధానం వల్ల చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా నష్టపోతారని పేర్కొన్నారు. రైతులకు సులభంగా ఎరువులు అందేలా పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వాలు చరిత్రలో నిలబడలేదని, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. అలాగే బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్‌లో రాష్ట్రంలో నంబర్ వన్ గా భద్రాద్రి జిల్లా

జిల్లా లో 99 శాతం ప్రక్రియ పూర్తి....

అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో 100 శాతం నమోదు

వివరాలు తెలిపిన కలెక్టర్ అంకిత్ ఐఏఎస్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** ప్రత్యేక సమగ్ర ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 99 శాతం ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయిందని, అశ్వా రావు పేట, భద్రాచలం నియోజక వర్గాల్లో 100 శాతం నమోదు పూర్తి చేసి నట్లు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆగస్టు 10 నాటికి మిగిలిన వారందరినీ గుర్తించి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తిచేస్తామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు, అధికారులకు వారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు వై. శ్రీనివాస్ రెడ్డి, పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలతో కూడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 99 శాతం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో 100 శాతం ఎన్యూమరేషన్ పూర్తి చేయడం జిల్లా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోల్‌తో పాటు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషికి నిదర్శనమని అభినందించారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం
## - తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం




**మునుగోడు:, ఆగస్టు -5:(వార్త సంధ్య) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలోని అంగన్‌వాడి-2 కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు, గ్రామ మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని వివరించారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా పోషకాహార లోపం, అంటు వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.అదేవిధంగా తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారమని, తల్లికి కూడా ఆరోగ్య పరంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. శిశువుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి తప్పనిసరిగా బిడ్డకు అందించాలని సూచించారు. తల్లిపాలపై సమాజంలో ఉన్న అపోహలను విడనాడి, ప్రతి కుటుంబం తల్లి పాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడిమడ్ల సైదులు మాట్లా డుతూ గర్భిణీలు, బాలింతలు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల సందేశాన్ని గ్రామస్థులకు చేరవేసేలా అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో ఆప్షన్ నెంబర్ ఏరుకొండ శ్రీరాములు , అనంత నగేష్, అంగన్‌వాడి టీచర్ జీడిమడ్ల శోభ , ఆశా కార్యకర్త పాలకూరి నాగమణి , మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు జీడిమడ్ల మాధురి, శ్రీలత, జ్యోతి, నరసమ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు సేవలను సద్వినియోగం చేసుకోండి

- మంథని ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ టీ.వీ రాజశేఖర్ రెడ్డి

మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు

హర్షం వ్యక్తం చేస్తున్న మంథని ప్రజానీకం





**మంథని, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** మంథని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో బుధ వారం గైనకాలజిస్ట్ డాక్టర్ మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్ట్ గుంట మౌనిక, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ చిలకలపల్లి నరేష్ గార్ల ఆధ్వర్యంలో 2 సిజిరియన్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించారు. వారు బాబు,పాపకు జన్మించారని తల్లి,బిడ్డలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. హాస్పిటల్ సూపర్డెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రెగ్యులర్ డాక్టర్ లను నియమించడం జరిగిందని తద్వారా మంథని ప్రాంత గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ లకు దీటుగా మంథనిలో వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉన్నచో నేరుగా సూపర్డెంట్ డాక్టర్ నీ సంప్రదించగలరు అని తెలిపారు. సెల్ నెంబర్ 9885808589.

## వైరా నియోజకవర్గమంతా మిషన్ వాక్ సేవల విస్తరణకు కార్యాచరణ.. సింగరేణి మండల కమిటీ కీలక నిర్ణయాలు

**గ్రామాల వారీగా బాధితుల గుర్తింపు.. వైద్య, ఫిజియోథెరపీ సేవలను మరింత విస్తరించాలని నిర్ణయం**





**సింగరేణి (కారేపల్లి ) ప్రతినిధి, ఆగస్టు 5 (వార్త సంధ్య ) :** మిషన్ వాక్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు సింగరేణి మండల కమిటీ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, గ్రామాల వారీగా కార్యాచరణ, బాధితులను గుర్తించి వారికి సమర్థవంతమైన సేవలు అందించే విధానాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాదావత్ రవి సన్నిహిత మిత్రుడు, భారత ఆర్మీ హావల్దార్ బనోత్ దశరథ్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మిషన్ వాక్ సేవలను చేరవేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వికలాంగులు, హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన వైద్య సేవలు, ఫిజియోథెరపీ, పునరావాస సహాయాన్ని మరింత సమర్థ వంతంగా అందించేందుకు వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం లో అర్హులైన బాధితులను గుర్తించి సంస్థ దృష్టికి తీసుకురావాలని, సేవలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మానవత్వం, సేవాభావం, నిబద్ధతతో సమాజంలోని ప్రతి అవసరమైన వ్యక్తికి అండగా నిలవడమే మిషన్ వాక్ సంస్థ ధ్యేయమని అన్నారు. సమావేశానికి సింగరేణి మండల మిషన్ వాక్ కమిటీ సభ్యులు బోడ రవి అధ్యక్షత వహించారు. సంస్థ చేపట్టే సేవా కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తరించేందుకు మండల కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగోత్ రాముడు, ఖమ్మం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా), రాయల శ్రీను, భూక్యా రవీందర్, గుగులోత్ నరేష్, సాగర్, బాలు చౌహాన్, బాషా, సాయి, హాట్కార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్ ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ సాధన కోసం ధర్నా

**న్యాయమైన ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ మా హక్కు -- వెంటనే అమలు చేయాలి!**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 (వార్త సంధ్య) :** కొత్తగూడెం ప్రధాన కార్యాలయం ముందు సింగరేణి కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు.

కార్మికుల డిమాండ్లు: జెఎమ్ఈటి 2016, 2017 బ్యాచ్ ఉద్యోగులకు అర్హత ప్రకారం వెంటనే ఓవర్‌మ్యాన్ (బీ గ్రేడ్) ప్రమోషన్లు కల్పించాలి. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రమోషన్ జాప్యాన్ని తక్షణమే తొలగించాలి. అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేసి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. ఒకే నియామక నిబంధనలతో చేరిన ఉద్యోగులందరికీ సమాన న్యాయం చేయాలి.

మా నినాదాలు: ప్రమోషన్ మా హక్కు -- వెంటనే అమలు చేయాలి. జేఎమ్ఈటి 2016, 2017 బ్యాచ్‌కు న్యాయం చేయాలి.ఆలస్యం ఇక చాలు -- వెంటనే ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ ఇవ్వాలి. సమాన పనికి సమాన హోదా కల్పించాలి. ఉద్యోగుల న్యాయమైన హక్కులను గౌరవించాలి. జెఎంఈటి 2016,2017 బ్యాచ్ ఉద్యోగుల ఐక్యతే మా బలం -- న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. దీక్షావి శిబిరాన్ని సందర్శించిన ఏఐటీయూసీ అగ్రనాయకులు . మైనింగ్ స్టాఫ్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కొమిరి రాజకుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, మైనింగ్ స్టాఫ్ చేస్తున్న నిరాహార దీక్షకి సంఘీభావం తెలిపారు.

## కొత్తపేటలోని అమరావతి వైన్స్ సర్కిల్ వద్ద నిరంతర ట్రాఫిక్ రద్దీ, ప్రయాణికుల రోజువారీ కష్టాలకు కారణమవుతోంది

**రద్దీగా ఉండే ఈ కూడలి వద్ద ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు అధికారులను కోరారు.**




హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త సంధ్య ): కొత్తపేటలోని అమరావతి వైన్స్ ఎదురుగా ఉన్న సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ ప్రయాణికులకు రోజువారీ సమస్యగా మారింది. రద్దీ సమయాల్లో వాహనదారులు, స్థానికులు తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు.స్థానికుల ప్రకారం, అధిక వాహనాల రాకపోకలు, సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, రోడ్డు పక్కన పార్కింగ్, ఆ ప్రాంతంలో పెరుగుతున్న వాణిజ్య కార్యకలాపాల కారణంగా ఈ కూడలిలో ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ రద్దీ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా, అత్యవసర వాహనాల రాకపోకలకు, పాదచారుల భద్రతకు కూడా ఆటంకం కలిగిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు, పౌర అధికారులు సమగ్ర ట్రాఫిక్ అంచనా నిర్వహించి, తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు. రద్దీ సమయాల్లో అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించడం, రోడ్డు పక్కన పార్కింగ్‌ను నియంత్రించడం, ఆక్రమణలను తొలగించడం, లేన్ల క్రమశిక్షణను మెరుగుపరచడం, అవసరమైన చోట మెరుగైన ట్రాఫిక్ సూచికలు, సిగ్నళ్లను ఏర్పాటు చేయడం వంటివి చేయాలని వారు సూచించారు. సకాలంలో చర్యలు తీసుకుంటే రద్దీని తగ్గించి, రద్దీగా ఉండే కొత్తపేట జంక్షన్ గుండా వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయని స్థానిక ప్రయాణికులు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం, రహదారి భద్రత దృష్ట్యా ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని పౌరులు సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు



**వార్తా సంధ్య :** కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, అక్క మహంకాళి బోనాల పండుగను అత్యంత వైభవంగా, నిర్వహించారు. కుల పెద్దలందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి.ఈ సందర్భంగా భక్తులు తొలుత బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్క మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. బీరప్ప ఆలయం నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు ప్రధాన వీధుల గుండా అక్క మహంకాళి గుడి వరకు కోలాహలంగా కొనసాగింది.సంప్రదాయ డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు మార్గమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి, బీరప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేపట్టారు.

## డిసెంబర్‌లో జరిగే "తెలంగాణ రైజింగ్--2026" గ్లోబల్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి**

**భారీ పెట్టుబడుల ఆకర్షణకు గ్లోబల్ సమ్మిట్ వేదికగా నిలవాలి**

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)ఆగస్టు 05:** డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్--2026" గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్--2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అత్యంత అవసరమని అన్నారు.

రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. తెలంగాణను అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రహదారులు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను సకాలంలో సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై సమావేశంలో అధికారులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల పేరిట ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన

**కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు**

**ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి**

**అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి**

**22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి**

**రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు**





**సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ :**
**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 5 :**

రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యా లతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశ పూర్వ కంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చ లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయా లనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూము లను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వ హిం చారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ ఌ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగా రెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్--మల్కాజిగిరి అద నపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధిం చినదైనా, ఇందులో ఇచ్చిన ఆదే శాలు రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ ఌ రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలి

22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు.ప్రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఏ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు -- ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చదివించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**- ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (వార్త సంధ్య) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. బుధవారం ఆయన గంగారం గ్రామపంచాయతీ లోని యిఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక మూడు నూతన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్ని అద్భుతంగా తయారు చేస్తున్నామన్నారు. శాస్త్రీయమైన, నూతన విద్యా విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే, ప్రైవేట్ పాఠశాలలకు పిల్లల్ని పంపిస్తున్న తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులను లక్షాధికారులు కోటీశ్వరులుగా పరిగణించి, వారికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందకుండా ప్రభుత్వం జీవో తీసుకు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పాఠశాల తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేసిన శిలాఫలకంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లు పాఠశాల చైర్మన్, ప్రధానో పాధ్యాయుడు, ఎంఈఓ పేరు లేదని వారు నిరసన తెలియజేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన అధికారులు ప్రజాప్రతినిలపై చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. పాఠశాల చైర్మన్, హెడ్మాస్టర్ పేరు శిలాఫలకంలో రాయించాల్సిన కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు, ప్రోటోకాల్ పాటించలేదని, తమ పేరును పక్కన పెట్టి, కాంట్రాక్టర్ పేరు శిలాఫలకం లో రాయించుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయమై జరిగిన తప్పును సరిదిద్దకపోతే, జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల చైర్ పర్సన్ పెండ్లి సరూప తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు, పాఠశాల చైర్పర్సన్ పెండ్లి స్వరూప, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, గ్రామ అధ్యక్షుడు ముసుకు మధూకర్, కూస సతీష్, ఎంపీడీవో తాసిల్దార్ రాముడు ఎంఈఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బందారి ప్రవంతి, గంగారం హైస్కూల్ హెడ్మాస్టర్ విక్రమ్, అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పల్లె రవికుమార్ గౌడ్‌కు జై స్వరాజ్ పార్టీ ఆహ్వానం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు. 5 :** తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రవికుమార్ గౌడ్ ని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ స్వరాజ్య ఉద్యమ లక్ష్యాలు, ఆశయాలు, కార్యాచరణపై విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా కాసాని శ్రీనివాసరావు గౌడ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి గ్రామాల అభివృద్ధే పునాది అని మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం గతంలో కంటే నేడు మరింత పెరిగిందన్నారు. గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు, ఆర్థిక స్వావలంబన, స్థానిక వనరులపై స్థానిక ప్రజలకే నిర్ణయాధికారం, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడమే గ్రామ స్వరాజ్య ఉద్యమ ప్రధాన లక్ష్యమని వివరించారు.ప్రస్తుతం గ్రామాలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ వలసలు, స్థానిక వృత్తుల క్షీణత, గ్రామ పాలనలో ప్రజల భాగస్వామ్యం తగ్గిపోవడం వంటి సమస్యలకు గ్రామ స్వరాజ్యమే శాశ్వత పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు.జై స్వరాజ్ పార్టీ చేపట్టిన గ్రామ స్వరాజ్ మహా సంకల్ప బైక్ యాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి చేరుకుని ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ గ్రామ సమస్యలను అధ్యయనం చేసి, ప్రజల సూచనలతో ప్రజా విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ ఉద్యమం ఏ ఒక్క పార్టీకి పరిమితం కాదని, గ్రామాల అభ్యున్నతిని కోరుకునే ప్రతి పౌరుడు, మేధావి, ఉద్యమకారుడు, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త కలిసి ముందుకు రావాల్సిన ప్రజా ఉద్యమమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పనిచేసిన నాయకుడిగా, జర్నలిస్టుల హక్కుల కోసం నిరం తరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడిగా పేరొందిన శ్రీ పల్లె రవికుమార్ గౌడ్ గ్రామ స్వరాజ్య ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కాసాని శ్రీనివాసరావు గౌడ ఆహ్వా నించారు. ఆయన అనుభవం, సామాజిక అవగాహన, ప్రజా సమస్యలపై ఉన్న అధ్యయనం గ్రామ స్వరాజ్య ఉద్యమానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని అభిప్రాయ పడ్డారు.గ్రామ స్వరాజ్యం అనేది రాజకీయ నినాదం మాత్రమే కాదని, ప్రజల జీవితాలను మార్చే సమగ్ర సామాజిక-ఆర్థిక ఉద్యమమని, గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడు తుందని, రాష్ట్రం బలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామ స్వరాజ్య ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మరింత విస్తరించి రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, మేధా వులు, సామాజిక సంస్థలు, వివిధ వర్గాల ప్రజలను ఈ మహో ద్యమంలో భాగస్వాములను చేయ నున్నట్లు ఆయన వెల్లడించారు.

**జై స్వరాజ్ పార్టీ :**

"గ్రామ అభివృద్ధే దేశాభివృద్ధి -- గ్రామ స్వ రాజ్యమే ప్రజాస్వామ్యానికి నిజమైన పునాది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ పాలకూరి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 5. :** పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం బుధవారం సాయంత్రం ఢిల్లీలో సమావేశమైంది.పార్లమెంట్ అనెక్స్ భవనంలో జరిగిన ఈ సమావేశానికి స్థాయీ సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షత వహించగా, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తదితర సభ్యులు వివిధ చమురు సంస్థల ఉన్నతాధికారులు హాజరై పలు అంశాలపై చర్చించారు.దేశంలో ప్రస్తుతం ఉన్న క్రూడాయిల్,సహజ వాయువు,పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ నిల్వలు, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల గురించి సమీక్షించారు. ధరల హెచ్చుతగ్గులు,వాటి నియంత్రణ, స్థిరీకరణ,కల్తీలు,ప్రమాదాల నివారణ,వ్యర్థాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యల గురించి స్థాయీ సంఘం చర్చించింది. వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన,త్వరితగతిన సేవలందించేందుకు గాను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని చెబుతూ ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## ఘనంగా కూకట్పల్లిలో టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం



**వార్తా సంధ్య కూకట్పల్లి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కూకట్పల్లి నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో ఘనంగా ప్రారంభమైంది. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ, ఆగస్టు 5 నుండి ఆగస్టు 15 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మరియు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంతో బలంగా మాట్లాడి సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, కూకట్పల్లి కార్యవర్గ సభ్యులు సుజాత, నవీన్, సభ్యులు కోటేష్, శివరామ్, పుట్టి నగేష్, ప్రహ్లాద్ కుమార్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం తొలి బోనాల జాతరకు ఘన సన్నాహాలు - 201 బోనాలతో రేణుక ఎల్లమ్మ తల్లికి కుమ్మరుల మహా సమర్పణ

**కరపత్రాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం**

**- వేలాది మంది కుమ్మర్లు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పిలుపు**

**నల్లగొండ: ఆగస్టు- 05 (వార్త సంధ్య) :** శ్రావణమాసం తొలి బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఈ నెల 16-08-2026న ధర్వేశిపురంలోని సదాశివ ఫంక్షన్ హాల్ వద్ద కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి కుమ్మర్లు 201 బోనాలు సమర్పించే మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న బోనాల జాతరకు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు నల్లగొండ ఓల్డ్ సిటీ మైసూర్ నగర్ సంఘం టౌన్ అధ్యక్షులు ఊట్కూర్ లింగయ్య మరియు సంఘ భవన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ,



శ్రావణమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం కుమ్మరుల సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఈసారి రేణుక ఎల్లమ్మ తల్లికి 201 బోనాలను సమర్పించే ఈ మహోత్సవంలో సుమారు 3,000 మంది కుమ్మరులు పాల్గొని జాతరను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. కుల ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా ఈ బోనాల జాతర నిలవాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, యువత సంప్రదాయాలను కొనసాగిస్తూ కుల సంస్కృతిని భావితరాలకు అందించాలని ఆయన సూచించారు. జాతర ఏర్పాట్లలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల కన్వీనర్లు, బోనాల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఆమంచి అనిత -- విజయ్ కుమార్, కంభంపాటి మాధవి -- అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కంచర్ల రామ్, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మన గోటి శ్యామ్, సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎలిజాల వెంకన్న, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సిలువేరు సత్తయ్య , యూత్ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ హరి, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో కుమ్మర కులస్తులు పాల్గొన్నారు. కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆగస్టు 16న జరిగే శ్రావణమాసం తొలి బోనాల జాతరలో ప్రతి గ్రామం నుంచి కుమ్మర కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొని 201 బోనాలతో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని జాతరను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహోత్సవం కుమ్మరుల ఐక్యత, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలవాలని ఆక్షించారు

# సాయికృష్ణ కేసు

**నేటితో ముగియనున్న సీఐ నాగరాజు వారం రోజుల కస్టడీ. సాయికృష్ణ కేసులో సీఐ నాగరాజును ఏడో రోజు విచారించనున్న సిట్.నేటితో ముగియనున్న వారం రోజుల కస్టడీ**

**విచారణ అనంతరం మధ్యాహ్నం కోర్టులో హాజరుపరచనున్న సిట్**

సాయికృష్ణ మృతి కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. నిందితులైన నలుగురు పోలీసు సిబ్బందిని ఐదు రోజులపాటు సిట్ కస్టడీకి అనుమతిస్తూ విజయవాడ కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వీరిని విచారించేందుకు రెండో ఏజేఎంఎఫ్సీ కోర్టు న్యాయాధికారి శ్రీకాంత్ అనుమతించారు. ప్రధాన నిందితుడు, సీఐ నాగరాజు కస్టడీ బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో మిగిలిన నిందితులను కూడా కలిపి విచారించాలని సిట్ నిర్ణయించింది. సిట్ కస్టడీకి నలుగురు నిందితులు: ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న హెడ్‌కానిస్టేబుళ్లు అశోక్, నాని, సాంబయ్య, కానిస్టేబుల్ బాబూరావులను బుధవారం నుంచి సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకోనున్నారు. సాయికృష్ణ ఎలా అదృశ్యమయ్యాడు, శవం మాయం వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందనే కోణంలో సమాచారం రాబట్టేందుకు సిట్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టులో నిందితుల అభ్యంతరాలు: కస్టడీ ఉత్తర్వులకు ముందు న్యాయాధికారి నిందితుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ టీవీ ఫుటేజి, న్యాయవాది సమక్షంలోనే విచారణ జరపాలని అశోక్ కుమార్ కోరగా, కస్టడీ ఇస్తే సిట్ తనను ఇబ్బంది పెడుతుందని నాని ఆందోళన వ్యక్తం చేశాడు. కస్టడీకి ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని బాబూరావు, సాంబయ్యలు అన్నారు. కానీ న్యాయవాది సమక్షంలో విచారించేందుకే అనుమంతిచాలని కోరారు. కఠిన షరతులు విధించిన కోర్టు: నిందితులను విచారించే సమయంలో భౌతికంగా, మానసికంగా ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. విచారణ ప్రక్రియ మొత్తాన్ని ఆడియో, విజువల్ రికార్డింగ్‌తో కూడిన సీసీ టీవీ పర్యవేక్షణలో నిర్వహించాలని షరతు విధించింది. నాగరాజుతో కలిపి విచారణ: కేసులో కీలకమైన సాయికృష్ణ అదృశ్యంపై సీఐ నాగరాజు ఇప్పటివరకు పెదవి విప్పలేదు. బుధవారంతో ఆయన కస్టడీ ముగుస్తుండటంతో, ఈ నలుగురు సిబ్బందిని కూడా అదే రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని సిట్ నిర్ణయించింది. విచారణ అనంతరం నిందితులను ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు కోర్టులో హాజరుపర్చాల్సి ఉంటుంది. సాయికృష్ణ కేసులో నిందితుడు సాంబయ్య బెయిల్ పిటిషన్ విచారణ ప్రాసిక్యూషన్ నోటీసుల నిమిత్తం ఈనెల 7కు వాయిదా పడింది. మరోవైపు సిట్ కస్టడీలో ఉన్న సీఐ నాగరాజు ఆరో రోజు కూడా కీలక ప్రశ్నలపై నోరు విప్పలేదు. పొడిపొడి సమాధానాలతో దాటవేశారు. బుధవారంతో కస్టడీ ముగియనుండటంతో వైద్య పరీక్షల అనంతరం ఆయనను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

# పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

**నీతి ఆయోగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్**

**భూలభ్యత, నైపుణ్య మానవ వనరులు, మౌలిక వసతులు ప్రధాన బలాలు.ప్రతికూలంగా ఆర్థిక, సైబర్ నేరాలు**

**దేశవ్యాప్తంగా 13వ స్థానం .నీతి ఆయోగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్-2026 నివేదికలో వెల్లడి**



పెట్టుబడులకు అనుకూల రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మరోసారి తన సత్తాను చాటింది. నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసిన ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్-2026 రిపోర్టులో రాష్ట్రం 47.3 పాయింట్లతో దేశవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచింది. 17 పెద్ద రాష్ట్రాల విభాగంలో 10వ ర్యాంకు సాధించి అదరహో అనిపించింది. పెట్టుబడులకు అనుకూల సూచికల్లో గుజరాత్ (56.6) అగ్ర స్థానంలో నిలవగా మహారాష్ట్ర (53.7), తమిళనాడు(53.3), గోవా(53.1), ఒడిశా(52.4) రాష్ట్రాలు వరుసగా తర్వాత స్థానాలు సంపాదించాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలను ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ సూచీలో చేర్చారు. మౌలిక సదుపాయాలు, వనరుల లభ్యత, వ్యాపార అనుకూల వాతావరణం, ప్రభుత్వ విధానాలు ఇలా 8 ప్రధాన అంశాల ప్రాతిపదికన, మొత్తం 84 సూచికల ఆధారంగా ఈ రిపోర్టును నీతి ఆయోగ్ రూపొందించింది. ఇందులో ప్రభుత్వ గణాంకాలతో పాటు పెట్టుబడిదారుల అభిప్రాయాలను సైతం పరిగణనలోకి తీసుకోవడం విశేషం. తెలంగాణ ప్రధాన సానుకూల అంశాలు తెలంగాణను పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రాల్లో ఒకటిగా నివేదిక గుర్తించింది. టీజీ-ఐపాస్ వల్ల రెగ్యులేటరీ ఈజ్ విభాగంలో మెరుగైన స్కోరును ఖాతాలో వేసుకుంది. 2023-24లో ఎఫ్‌డీఐ పెట్టుబడులు 3,029.07 మిలియన్ అమెరికన్ డాలర్లు రాష్ట్రానికి వచ్చాయి. టీజీ-ఐపాస్ అతిపెద్ద బలం పూర్తిస్థాయి ఆన్‌లైన్ పర్మిషన్ సిస్టం నిర్ణీత గడువులో అనుమతుల మంజూరు ఆటోమేటిక్ పర్మిషన్ విధానం దేశంలోనే అత్యంత సమర్థమైన సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టంలలో ఒకటి డిజిటలైజ్‌గా నిర్మాణ అనుమతుల ప్రక్రియ పరిశ్రమలకు సమృద్ధిగా భూమి లభ్యత. దేశంలోని ఇతర పెద్ద రాష్ట్రాల సగటుతో పోలిస్తే తెలంగాణలో పరిశ్రమలకు కేటాయించడానికి అందుబాటులో ఉన్న భూమి దాదాపు మూడు రెట్లు ఎక్కువ. అంతేకాకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉండటం విశేషం. పన్నుల ఆదాయం సూపర్ రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం జీఎస్‌డీపీలో 17 శాతం, దేశ సగటు 9.8 శాతం. ఈ పరిస్థితుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎక్కువగా వ్యయం చేసే అవకాశం ఉంటుంది. పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించే కెపాసిటీ పెరుగుతుంది. తెలంగాణకు మెరుగైన ఆర్థిక స్థిరత్వం కలుగుతుంది. స్కిల్డ్ హ్యూమన్ పవర్ స్టెమ్ కోర్సుల్లో విద్యార్థుల నమోదు దేశ సగటుతో పోలిస్తే ఇక్కడ రెండింతలు ఎక్కువగా ఉంది. టెక్ స్కిల్డ్ కలిగిన మానవ వనరులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి. నాలెడ్జ్ బేస్డ్ ఇండస్ట్రీస్, ఆధునిక తయారీ రంగాలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ ఉంది. వేగంగా న్యాయ వివాదాల పరిష్కారం మెరుగైన ఈ-ఫైలింగ్ సిస్టం. వేగంగా వాణిజ్య కలాపాల వివాదాల పరిష్కారం. వ్యాపార సంస్థలకు అనుకూలమైన న్యాయ వ్యవస్థ ఉండటం. పెట్టుబడిదారుల ప్రశంసలు అద్భుతమైన రైల్వే లైన్ కనెక్టివిటీ మెరుగైన లాజిస్టిక్స్‌తో పాటు మౌలిక వసతులు ఉద్యోగుల ఉన్నత జీవన ప్రమాణాలు. నాణ్యమైన విద్యా, వైద్య సౌకర్యాలు నిరంతరం పవర్ సప్లై. పరిశ్రమలు మూతపడే సందర్భాల్లోనూ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడే పాలసీలు. ప్రధాన ప్రతికూల అంశాలు ఇన్‌స్టిట్యూషనల్ ఎన్విరాన్‌మెంట్ స్కోరుపై ఆర్థిక, సైబర్ నేరాలు కొంత ప్రభావం చూపాయి. వాటి నియంత్రణ, ఎంఎస్ఎంఈలకు మరింత సులభతరమైన సిస్టం, భారీ ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతుల ప్రక్రియ వంటి అంశాల్లో రిఫార్మ్స్ చేపడితే దేశంలోని అగ్రశ్రేణి పెట్టుబడి గమ్య స్థానాల జాబితాలో తెలంగాణ టాప్ 10లో నిలిచే అవకాశం ఉందని ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్-2026 నివేదిక స్పష్టం చేసింది. ఆర్థిక, సైబర్ నేరాల ఃసూచీ తెలంగాణ దేశ సగటు ఆర్థిక నేరాలు (లక్ష జనాభాకు)75 16సైబర్ నేరాలు (లక్ష జనాభాకు)43 05 ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజి నెస్. పెట్టుబ డిదారుల ప్రకారం బిజినెస్ నిర్వహణ ఖర్చు ఎక్కువగా ఉంది. దీనిని తగ్గించేలా చర్యలు ఉండాలి. పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయాన్ని ఇంకా తగ్గిస్తే ఉత్తమం. కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించిన ప్రక్రియలను ముమ్మరం చేయాలి. టీజీ-బీపాస్ టీజీ-బీపాస్ ద్వారా వేగంగా నివాస గృహాల పర్మిషన్లు లభిస్తున్నా, ఈ ప్రక్రియను మరింత వేగంగా చేయాలి. భారీ పారిశ్రామిక, వాణిజ్య ప్రాజెక్టుల విషయంలో ఆయా శాఖల మధ్య మరింత కోఆర్డినేషన్ అవసరం. ఎంఎస్ఎంఈ (చిన్న తరహా పరిశ్రమలు) ఎంఎస్ఎంఈల విషయంలో డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఇంకా సంక్లిష్టంగానే ఉందని పెట్టుబడిదారుల ఆవేదన. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింత మార్గదర్శకత్వం, క్లారిటీ అవసరం. విధానాలను మరింత సులభం చేయాలి ఆటోమొబైల్ ఈ రంగం ట్యాక్స్‌ల ఒత్తిడికి గురవుతోంది. సంక్లిష్టమైన ఆర్‌టీవో విధానాలు ఉ న్నా యి. కార్యకలాపాల నిర్వహణలో చాలా ఇబ్బందులు. వీటిపై ఎక్కు వగా దృష్టి అవసరం. శాఖల మధ్య సమన్వయం అనుమతులకు సంబంధించి ఆయా శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కరెంట్ సరఫరాకు సంబంధించిన క్లియరెన్స్‌లు ఆలస్యంగా ఇస్తున్నారు. అనుమతుల జారీ ప్రక్రియలో జవాబుదా రీతనం లోపించింది. ఈ పరిస్థితులను చాలా ఎక్కువగా మెరుగుపరచాలి.

# రెండున్నరేళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌కు రూ.19,619 కోట్లు: లోక్‌సభలో కేంద్రం వెల్లడి

**గత రెండున్నరేళ్లలో ఏపీకి ప్రత్యేక సాయం.గత వైసీపీ ప్రభుత్వం కంటే అధికంగా నిధులు సాధించిన కూటమి ప్రభుత్వం.లోక్‌సభలో వైసీపీ ఎంపీ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ అధికారిక సమాధానం.ఆర్థిక క్రమశిక్షణ, సమర్థవంతమైన అమలు వల్లే ఇది సాధ్యమైందన్న రాష్ట్ర ప్రభుత్వం**

**మూలధన వ్యయం కోసం కేంద్రం 50 ఏళ్లకు వడ్డీలేని రుణాలు**




ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా ఆర్థిక చేయూత లభించింది. "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక సహాయ పథకం" (ఎస్ఏఎస్‌సీఐ) కింద గత రెండున్నరేళ్ల కాలంలోనే రాష్ట్రానికి రూ.19,619 కోట్లు అందాయని కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు లోక్‌సభలో ప్రకటించింది. 2020 నుంచి 2024 మధ్య గత వైసీపీ ప్రభుత్వం సాధించిన రూ. 11,386 కోట్లతో పోలిస్తే ఇది అధికమని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పార్లమెంటులో ఈ వివరాలను అధికారికంగా సమర్పించింది. ఆర్థిక క్రమశిక్షణను పాటించడం, ప్రాజెక్టుల ప్రతిపాదనలను సకాలంలో సిద్ధం చేసి సమర్థవంతంగా అమలు చేయడం వల్లే స్వల్ప కాలంలోనే ఎక్కువ నిధులను సాధించగలిగామని తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ. 31,005.47 కోట్లు అందాయి. ఇందులో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రూ. 19,619 కోట్లు విడుదలయ్యాయి. 2024-25లో రూ. 7,901.56 కోట్లు, 2025-26లో రూ. 8,289.61 కోట్లు, 2026-27లో ఆగస్టు 1 నాటికి రూ. 3,428.14 కోట్లు మంజూరయ్యాయి. మూలధన వ్యయం కోసం రాష్ట్రాలకు 50 ఏళ్ల కాలపరిమితితో వడ్డీ లేని రుణాలను అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. గత ప్రభుత్వ హయాంలో 2020-21లో రూ. 688 కోట్లు, 2022-23లో రూ. 6,105 కోట్లు, 2023-24లో రూ. 4,090.81 కోట్లు ఈ పథకం కింద అందాయి. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగిన 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు రూ. 16,078.76 కోట్లుగా అకౌంటెంట్ జనరల్ నిర్ధారించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అదే ఎంపీకి ఇచ్చిన మరో సమాధానంలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనానుభవం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. తద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించి సమ్మిళిత వృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

# ఎన్నికల హామీల్లో రెండు తప్ప మిగిలినవన్నీ అమలు చేశాం సీఎం చంద్రబాబు

**ఉద్యోగాలకు సబ్సిడీలు భరించాలి కాబట్టి దానిపై దృష్టిపెట్టామన్న సీఎం**

**ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు**



ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో రెండు తప్ప మిగిలినవన్నీ అమలు చేశామని, నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్యోగ కల్పన లేదా భృతిపై కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు నెలనెలా సాయం అందించే అంశంపై దృష్టి పెట్టామని, హామీల అమలు చేయలేదని విమర్శించేవారు సీపీఎస్‌పై సమాధానం చెప్పాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి ఉద్యోగులకు పాత పింఛను విధానం అమలు చేస్తామన్నారు. అది ఎందుకు చేయలేదని సీఎం ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్థికశాఖ శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం ఏమన్నారంటే: ఒకప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానం అంటే తనను ఎగతాళి చేశారని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ తర్వాత ప్రభుత్వానికి అప్పచెప్పేస్తారన్నారు. జేగురుపాడు విద్యుత్ కేంద్రాన్ని అలాగే చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రూ.1.78 లక్షల కోట్ల విలువైన 390 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టామని, దేశంలోనే ఏపీ ఇందులో ముందంజలో ఉందన్నారు. "భోగాపురం ఎయిర్‌పోర్టును పీపీపీ ప్రాజెక్టు కాదా, అక్కడ వాళ్లే చేశామంటారు. ఇక్కడికి వచ్చేసరికి అభివృద్ధి వస్తుంది కాబట్టి పీపీపీ వద్దని అడ్డుకుంటారని" అని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. డీఎస్సీపై కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నారు: మెగా డీఎస్సీని పూర్తి పారదర్శకంగా పూర్తిచేసినా కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల కాలంలో ఉద్యోగాలు ఇవ్వకపోగా, యువత మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. 15,941 టీచర్ పోస్టులు, 5,777 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని సీఎం వెల్లడించారు. లబ్ధిదారులెవరూ మౌనంగా ఉండటమే సమస్య: లబ్ధిదారులెవరూ మాట్లాడకపోవడమే ఈ దేశంలో సమస్యగా మారిందన్నారు. ఒకప్పుడు నెల్లూరు నుంచి తడ వెళ్లాలంటే 8 నుంచి 9 గంటల సమయం పట్టేదని చంద్రబాబు గుర్తు చేశారు. ఆ తర్వాత స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా మొదట ఆ రోడ్డు అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై ప్రజలంతా ఇప్పుడు హాయిగా ప్రయాణిస్తున్నారని, కానీ లబ్ధిదారులు ఎవరూ ఆ మార్పుల గురించి మాట్లాడకపోవడం విచారకరమన్నారు. టెక్నాలజీని వినియోగిస్తున్నాం. రాష్ట్రంలో అత్యాధునిక టెక్నాలజీని మళ్లీ విస్తృతంగా వినియోగిస్తున్నామని, గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్‌టీజీఎస్‌ను పునరుద్ధరించామని సీఎం స్పష్టం చేశారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ చేసే అకృత్యాలన్నీ సీసీటీవీల్లో దొరికిపోతున్నాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంకా టేకాఫ్ అవ్వలేదు: రాష్ట్రంలో ద్రవ్యలోటు గురించి ఇప్పుడెవరూ మాట్లాడటం లేదని, జీఎస్‌డీపీ పెరుగుతున్నా ఆశించిన రాబడి రాకపోవడానికి వ్యవసాయంపైనే అధికంగా ఆధారపడటమే కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్‌డీపీ అంతా పన్నుల్లోకి రాలేదన్నారు. మొదటిసారి 22 నుంచి 23% జీఎస్టీ వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ రెండేళ్లలో పడినంత కష్టం నా జీవితంలో ఎప్పుడూ పడలేదని, రాష్ట్రం అగాథంలోకి వెళ్లిపోయిందన్నారు. ఇంకా టేకాఫ్ అవ్వలేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సమస్యలు లేవని చెప్పట్లేదని అన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజి పెంచామని స్పష్టం చేశారు. అందరూ రాష్ట్రాన్ని వెతుకుతూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# పురుషులను గౌరవించడం మన సంప్రదాయం టీజీఎస్ఆర్టీసీ బస్సులో బోర్డు

**టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులను ఆకర్షిస్తున్న కొత్త బోర్డు.పురుషులను గౌరవించి వారి సీట్లలో కూర్చోనివ్వాలని సూచన.ఈ బోర్డుపై టీజీఎస్ఆర్టీసీ నుంచి రాని అధికారిక ప్రకటన**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సులో కొత్తగా కనిపించిన బోర్డు ప్రస్తుతం ప్రయాణికుల దృష్టిని ఆకర్షిస్తోంది. "పురుషులను గౌరవించడం మన సంప్రదాయం.. వారి కోసం కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం" అనే సందేశంతో కూడిన ఈ బోర్డు బస్సుల్లో దర్శనమివ్వగా, దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరగడంతో, పురుషుల కోసం కేటాయించిన సీట్లలో సైతం ఇతరులు కూర్చుంటున్నారని, దీనివల్ల టికెట్లు కొని ప్రయాణించే పురుషులు నిలబడే ప్రయాణించాల్సి వస్తోందనే చర్చ గత కొంతకాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అంటూ బోర్డులు ప్రత్యక్షమవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ బోర్డుల ఏర్పాటు అధికారికమా కాదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. మేడ్చల్, బాలానగర్ డిపోలకు చెందిన పలు బస్సుల్లో ఈ బోర్డులు కనిపించినట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు

**తెలంగాణకు ఎల్లో అలర్ట్.వారం రోజుల క్రితం 34 శాతంగా ఉన్న లోటు**

**నగరంలో కొన్ని ప్రాంతాల్లో అధిక లోటు, మరికొన్నిచోట్ల అదనపు వర్షపాతం**

**తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 10 వరకు ఎల్లో అలర్ట్ జారీ**



గత వారం రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాలతో హైదరాబాద్ నగరానికి గణనీయమైన ఊరట లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది. ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్




వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

**కొబ్బరి నీరు..**

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

**చెరకు రసం..**

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

**పోషకాల్లో ఏది బెస్ట్..?**

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

**ఎవరికి ఏది సరిపోతుంది?**

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు



అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు



ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# రూ.26,300 సంపాదిస్తే మిగిలింది రూ.300

## వైరల్ అవుతున్న వీడియో




ఈ రోజుల్లో ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. రూమ్ రెంట్, మొబైల్ రీఛార్జ్, వివిధ ఖర్చులు భారీగా పెరిగాయి. అయితే నెలంతా పని చేస్తే వచ్చే జీతం క్షణాల్లో మాయమవుతుంది. తాజాగా ఓ మహిళా ఉద్యోగి ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియో వైరల్ అవుతోంది. పేరుతో ఆమె చేసిన వీడియోలో డివిడెండ్లు, బ్యాంక్ వడ్డీ వంటి మార్గాల ద్వారా ఏడాది పొడవునా రూ.26వేల 600 అదనంగా సంపాదించానని పేర్కొంది. అయితే ఆ ఆదాయంపై పన్నులు, వడ్డీ కలిపి దాదాపు రూ.26వేల 300 చెల్లించాల్సి వచ్చిందని వివరించారు. దీంతో తనకు చివరికి రూ.300 మాత్రమే మిగిలాయని తెలిపింది. ఆమె జీతంపై ఏడాది మొత్తం కంపెనీ ముందుగానే ట్యాక్స్ డిడక్షన్ చేసిందని ప్రియల్ పాల్ తెలిపారు. అయితే డివిడెండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ వంటి ఆదాయం ఇన్కమ్ ఫ్రమ్ అదర్ సోర్సెస్ కింద చేరడంతో మొత్తం పన్ను పరిధిలోకి వచ్చిన ఆదాయం పెరిగిందని పేర్కొంది. దీంతో అదనంగా దాదాపు రూ.24వేలు పన్ను చెల్లించాల్సి వచ్చిందని వివరించింది. మార్చి 31 తర్వాత పన్ను చెల్లించడం వల్ల మరో రూ.2వేల వరకు వడ్డీ కూడా పడిందని ప్రియల్ పాల్ గుర్తు చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏడాదిలో 2 నుంచి 4 నెలలు ప్రభుత్వానికే పనిచేస్తున్నట్లుందని ఒకరు కామెంట్ చేస్తున్నారు. ట్యాక్స్ ఇంకా ఫైల్ చేయలేదా.. అయితే ఇలా చేయండి.. జూలై 31 చివరి తేదీ.మరికొందరు జీతం వచ్చినప్పుడు ఆదాయ పన్ను, డబ్బు బ్యాంకులో ఉంచితే వడ్డీపై పన్ను, పెట్టుబడులపై పన్ను, ఖర్చు చేస్తే జీఎస్టీ వంటి పరోక్ష పన్నులు కూడా చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీంతో మధ్యతరగతి ఉద్యోగులపై పన్ను భారం పెరుగుతోందనే చర్చ మొదలైంది. ఇటీవల ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు సమయంలో ఇలాంటి చర్చలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. పన్నుల చెల్లింపునకు తగ్గట్లుగా ప్రభుత్వ సేవలు ఉండడం లేదని కొంత మంది చెబుతున్నారు. డివిడెండ్లు, బ్యాంకు వడ్డీ, ఇతర పెట్టుబడుల ద్వారా వచ్చే ఆదాయం కూడా పన్ను పరిధిలోకి వస్తుందని పన్ను నిపుణులు గుర్తు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. తను ఉద్యోగం చేసినప్పుడు రూ.లక్షల పన్ను చెల్లించానని పేర్కొన్నారు. కానీ తను ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయానని వివరిoచారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి తనకు ఎలాంటి సపోర్ట్ లేదని చెప్పారు. ఈ పోస్ట్ పై కూడా సోషల్ మీడియాలో చర్చ జరిగింది. డిస్క్లైమర్: ఈ వెబ్ సైట్‌లోని అభిప్రాయాలు, సూచ నలు పూ ర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభి.ప్రాయాలు కాదని గమనించ గలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# క్లోజింగ్ ఆక్షన్ సెషన్ అంటే ఏమిటి

## నిఫ్టీ పతనమైతే సెన్సెక్స్ ఎందుకు పెరుగుతోంది.




ఈ రోజు ఉదయం భారత స్టాక్ మార్కెట్ ఆరంభంలో ఇన్వెస్టర్లు ఒక ఆసక్తికరమైన కదలికను గమనించారు. సాధారణంగా ఒకే దిశలో ప్రయాణించే నిఫ్టీ 50, బీఎస్ఈ సెన్సెక్స్ సూచీలు విభిన్న దిశల్లో కదిలాయి. ఉదయం 9:42 గంటల సమయంలో నిఫ్టీ 50 దాదాపు 100 పాయింట్లు పడిపోయి 24,460 వద్ద ట్రేడవ్వగా.. సెన్సెక్స్ మాత్రం 166 పాయింట్లు పెరిగి 78,805 వద్ద కొనసాగింది. మధ్యాహ్నం 2 గంటల సమయానికి కూడా సెన్సెక్స్ అర శాతం క్షీణించగా.. నిఫ్టీ 1.5 శాతం పతనమైంది. మార్కెట్‌లో ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ స్పష్టత నిచ్చింది. ఇది సాంకేతిక లోపం కాదని, ఇటీవలే అమలులోకి వచ్చిన కొత్త క్లోజింగ్ ఆక్షన్ సెషన్ విధానం వల్ల ఏర్పడిన మార్పు మాత్రమేనని వెల్లడించింది. ఏమిటీ క్లోజింగ్ ఆక్షన్ సెషన్ గతంలో షేర్ల ముగింపు ధరను ట్రేడింగ్ ముగిసే చివరి 30 నిమిషాల సగటు ధర వాల్యూమ్ వెయిటెడ్ యావరేజ్ ప్రైస్) ఆధారంగా నిర్ణయించేవారు. అయితే కొత్త విధానంలో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ పరిధిలోకి వచ్చే షేర్ల తుది ధరను క్లోజింగ్ ఆక్షన్ సెషన్ ద్వారా నిర్ణయిస్తున్నారు. ఈ ప్రక్రియలో కొనుగోలు, అమ్మకం ఆర్డర్లను సేకరించి గరిష్ట సంఖ్యలో ట్రేడ్‌లు పూర్తయ్యేలా ఒక సమతుల్య ధరను సిస్టమ్ లెక్కిస్తుంది. సాధారణ ట్రేడింగ్ సమయానికి, జూలా ప్రక్రియకు వేర్వేరు ఆర్డర్ బుక్స్ ఉండటంతో ఒకే స్టాక్ ధర రెండు చోట్లా భిన్నంగా ఉండే అవకాశం ఉంది. నిఫ్టీ, సెన్సెక్స్ సూచీలలో ఉండే కంపెనీలు, వాటి వెయిటేజీలు భిన్నంగా ఉండటం వల్ల ఈ ప్రభావం రెండు సూచీలపై వేర్వేరుగా కనిపిస్తోంది. ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. స్టాక్ మార్కెట్ క్లోజ్ టైమ్ మారింది.. కొత్తగా క్లోజింగ్ ఆక్షన్ సెషన్ అమల్లోకి.. కొత్త నిబంధనల ప్రకారం.. మధ్యాహ్నం 3:15 నుండి 3:30 గంటల మధ్య నిరంతర ఆర్డర్ మ్యాచింగ్ ఉండదు. ఇన్వెస్టర్లు తమ ఆర్డర్లలో మార్పులు చేసుకోవడానికి లేదా రద్దు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ తర్వాత సిస్టమ్ గరిష్ట ట్రేడ్లను పూర్తి చేసే సమతుల్య ధరను నిర్ణయిస్తుంది. అందుకే ఈ సమయంలో స్క్రీన్‌పై కనిపించే ఇండెక్స్ విలువలు ప్రతి సెకనుకు మారకుండా కొంతసేపు స్థిరంగా కనిపించవచ్చని ఎన్ఎస్ఈ తెలిపింది. ఆగస్టు 3న ప్రారంభమైన ఈ కొత్త విధానం తొలి రోజున స్పాట్, ఫ్యూచర్స్ ధరల మధ్య వ్యత్యాసాలకు కారణమైందన్న ఆందోళనలను ఎన్ఎస్ఈ తోసిపుచ్చింది. మొదటి రోజున 515 మంది ట్రేడింగ్ సభ్యులు.. 56,773 వేర్వేరు పాన్ కార్డుల ద్వారా ఆక్షన్ ప్రక్రియలో పాల్గొన్నారని.. భాగస్వామ్యం చాలా ప్రోత్సాహకరంగా ఉందని ఎక్స్ఛేంజ్ పేర్కొంది. క్లోజింగ్ ఆక్షన్ సెషన్ ప్రక్రియ మధ్యాహ్నం 3:15 నుండి 3:35 వరకు జరుగుతుండగా.. ఈక్విటీ డెరివేటివ్స్ నందు నిరంతర ట్రేడింగ్ 3:40 వరకు కొనసాగుతుంది. క్యాష్ మార్కెట్ ముగింపు ధరల ప్రభావం ఫ్యూచర్స్, ఆప్షన్స్ ప్రీమియంలపై తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ఎక్స్‌పైరీ రోజున ఆఖరి నిమిషాల్లో స్పాట్ ధరలో 2-3 పాయింట్ల చిన్న మార్పు వచ్చినా.. ఆప్షన్స్ ధరలు విపరీతంగా మారే ప్రమాదం ఉంది. మధ్యాహ్నం 3:25 నుండి 3:30 మధ్య మార్కెట్ కదలికలపై నియంత్రణ ఉండదు కాబట్టి.. సరిగ్గా స్క్వేర్ ఆఫ్ చేయకపోతే తీవ్ర నష్టాలు తప్పవని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సగటు రీటైల్ ఇన్వెస్టర్లు ఉదయం వేళల్లో కనిపించే ఇండెక్స్ వ్యత్యాసాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. క్రమంగా మార్కెట్ ఈ నూతన ఆక్షన్ విధానానికి అలవాటుపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కుప్ప కూలబోతున్న ఏఐ షేర్లు

## 1929, 2000 బుడగల కన్నా దారుణంగా

## రే డాలియో హెచ్చరిక ఇదిగో



ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్ వ్యవస్థాపకుడు, బిలియనీర్ రే డాలియో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మార్కెట్ ర్యాలీపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు 1929 నాటి తీవ్ర పతనం, 2000 నాటి డాట్-కామ్ బబుల్‌కు ముందు కనిపించిన సంకేతాలనే గుర్తుచేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ది డైరీ ఆఫ్ ఎ సీఈఓ పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో స్టీవెన్ బార్ట్‌లెట్‌తో మాట్లాడుతూ డాలియో ఈ వ్యాఖ్యలు చేశారు.మార్కెట్లు ప్రస్తుతం అమెరికా చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడి బబుల్‌ను ఎదుర్కొంటున్నాయని ప్రముఖ ఇన్వెస్టర్ జెరెమీ గ్రాంథమ్ చేసిన వ్యాఖ్యలతో ఆయన ఏకీభవించారు. ఏఐ సాంకేతికత పట్ల పెట్టుబడిదారుల విపరీతమైన ఉత్సాహం కంపెనీల విలువలను అసాధారణంగా పెంచేసిందని.. ఈ విభాగానికి చెందిన కంపెనీలు భారీగా మూలధనాన్ని ఆకర్షిస్తున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రధానమైన ఏఐ, టెక్నాలజీ కంపెనీలు భారీ విలువలతో పబ్లిక్ మార్కెట్లలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు వెలువడటం గమనార్హం. ఇప్పటికే స్పేస్‌ఎక్స్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓ నమోదు చేయగా.. ఆంత్రోపిక్ ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు 1 ట్రిలియన్ డాలర్ల మార్కును సమీపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్కెట్‌లో ప్రస్తుతం నెలకొన్న ఈ బబుల్ పగిలిపోవడానికి పెరుగుతున్న వడ్డీ రేట్లు, విపరీతంగా పెరిగిన స్టాక్ జారీలు ప్రధాన కారణాలుగా మారవచ్చని డాలియో అభిప్రాయపడ్డారు. 2026లో చరిత్రలోనే అతి పెద్ద మార్కెట్ క్రాష్.. హెచ్చరించిన రాబర్ట్ కియోసాకి.. గతంలో వచ్చిన ఆర్థిక చక్రాలను పరిశీలిస్తే.. వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీల షేర్ల కోసం ఇన్వెస్టర్లు అధిక ధరలు చెల్లించడానికి సిద్ధపడిన ప్రతిసారీ మార్కెట్లు తీవ్ర నష్టాలను చవిచూశాయి. అటువంటి సమయాల్లో లాభాలను పిండుకోవడానికి మరిన్ని కంపెనీలు ఒకేసారి తమ షేర్లను విక్రయించడానికి పోటీ పడటం వల్ల సరఫరా పెరిగి.. క్రమంగా మార్కెట్ తీవ్ర బలహీనతకు లోనవుతుందని డాలియో వివరించారు. ఇదిలా ఉంటే రాబర్ట్ కియోసాకి కూడా ఇదే తర ఈ సంవత్సరం అతి పెద్ద మార్కెట్ క్రాష్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాబర్ట్ కియోసాకి గతంలో వేసిన అంచనాలే సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతోన్నాయి. రాబర్ట్ కియోసాకి కొద్ది సంవత్సరాలుగా మార్కెట్ క్రాష్ గురించి పదేపదే చెబుతున్నారు. కియోసాకి తక్షణ మార్కెట్ కదలికల కంటే, అప్పుల భారం, కరెన్సీ విలువ, ఆర్థిక వ్యవస్థలోని దీర్ఘకాలిక సమస్యల గురించి హెచ్చరిస్తుంటారని కొంత మంది వాదిస్తున్నారు. ఆయన అంచనాలను జాగ్రత్తగా మాత్రమే చూడాలని కోరుతున్నారు. అయితే ఆయన ఇచ్చే సూచనలు పనికి వస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా సంపాదించిన డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడితే భవిష్యత్తులో మనకు ఆదాయం ఇస్తోందో.. అందులో పెట్టుబడి పెట్టాలని ఆయన సూచిస్తున్నారు. అలాగే బంగారంపై పెట్టుబడి పెట్టడం సురక్షితమని ఆయన పేర్కొంటున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఉచితంగా 20 వేల విమాన టికెట్లు




ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో తన 20వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా 20,000 ఉచిత దేశీయ టిక్కెట్లను అందించే ఒక కస్టమర్ ప్రమోషన్‌ను ప్రారంభించింది. "ఇండిగోఫ్రీ" ప్రచారం ఆగస్టు 4 నుంచి ఆగస్టు 6 మధ్య నిర్వహిస్తున్నారు. ఇండిగో వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వర్చువల్ అసిస్టెంట్ 6జుంఝుఅ ద్వారా దేశీయ బుకింగ్‌లు చేసుకోవచ్చు. వీటి ద్వారా బుక్ చేసుకుంటేనే ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఈ ఆఫర్ కింద ప్రమోషనల్ కాలంలో చేసిన బుకింగ్‌ల నుంచి అర్హులైన కస్టమర్‌లను ర్యాండంగా ఎంపిక చేసి, ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వమని ఈమెయిల్, వాట్సాప్ ద్వారా ఆహ్వానిస్తారు. మూడు ప్రయత్నాలలోపు సరిగ్గా సమాధానం ఇచ్చిన ప్రయాణికులకు, ప్రతి ప్యాసింజర్ నేమ్ రికార్డ్ కు గరిష్టంగా రూ. 10,000కు లోబడి, వారి బుకింగ్ మొత్తాన్ని వాపసు (రీఫండ్) చేస్తారని విమానయాన సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ దేశీయ ఎకానమీ క్లాస్‌తో పాటు, వన్-వే, రిటర్న్ ప్రయాణాల కోసం చేసే 'ఇండిగోస్ట్రెచ్' బుకింగ్‌లకు కూడా వర్తిస్తుందని విమానయాన సంస్థ పేర్కొంది. ఇండిగో ప్రకారం, భారతదేశంలో తమ కార్యకలాపాలు ప్రారంభించి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకుంటున్న వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ విమానయాన సంస్థ ప్రస్తుతం 430కి పైగా విమానాలను నిర్వహిస్తోంది. 2026: ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్?లో స్మార్ట్ ఫోన్లపై భారీ ఆఫర్లు 95కు పైగా దేశీయ, 40 అంతర్జాతీయ గమ్యస్థానాలను కలుపుతూ ప్రతిరోజూ దాదాపు 2,200 విమాన సర్వీసులను నడుపుతోంది. ఖీ26లో ఇండిగో 123 మిలియన్లకు పైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. కాగా..భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ, వ్యూహాత్మక మరియు ఆర్థికేతర సహకారం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించేందుకు 'ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్' (ఇండిగో)తో న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

# అమరావతికి గుడ్ న్యూస్

## రూ. 1,083 కోట్ల నిధులు మంజూరు చేసిన మోదీ సర్కారు



ఎందుకోసమంటే. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి తాజాగా నిధులు మంజూరు చేసింది. కేంద్ర ప్రజా పనుల శాఖ అమరావతిలో అతిపెద్ద ప్రభుత్వ నివాస సముదాయం నిర్మాణానికి రూ. 1,083 కోట్ల విలువైన టెండరును ముందుకు తీసుకెళ్లింది. ఇది కేవలం గృహనిర్మాణ పథకం మాత్రమే కాకుండా.. ఎన్డీఏ కూటమి కింద బీజేపీ, టీడీపీలు తిరిగి ఏకమైన తర్వాత అమరావతి ప్రాజెక్టు పట్ల కేంద్రం చూపుతున్న నిరంతర నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిధుల కేటాయింపు,, అనుమతులు, కేంద్ర ప్రాజెక్టుల ద్వారా అమరావతి పునర్నిర్మాణానికి మోదీ సర్కారు స్థిరంగా మద్దతు ఇస్తోంది. రాజకీయంగా ఈ ప్రాజెక్టు సమయం, నిర్ణయం చాలా ప్రాధాన్యత కలిగినవి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల నమూనా వల్ల అమరావతి నగర భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. అయితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం విధానపరమైన నిర్ణయాత్మక మార్పును తీసుకొచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అమరావతిని రాష్ట్ర ఏకైక శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ వస్తున్నారు. ఆ ప్రకటనలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా కేంద్రం క్షేత్రస్థాయి మౌలిక సదుపాయాల కల్పనగా మారుస్తోంది. ఈ రూ. 1,083 కోట్ల ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం క్రియాశీలక రాజధానికి అవసరమైన పరిపాలనా, సంస్థాగత పర్యావరణ వ్యవస్థను సృష్టించడం. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాశ్వత గృహవసతి కల్పించనున్నారు. దీని ద్వారా వివిధ శాఖల అధికారులు అమరావతిలో స్థిరపడటానికి.. నగర పరిపాలనా వ్యవస్థ వేగంగా విస్తరించడానికి మార్గం సుగమమవుతుంది. అమరావతిలో ఎకరా భూమి కొనాలంటే రూ.8.20 కోట్లు పెట్టాల్సిందే.. అమాంతం రేట్లు పెంచేసిన జ=ణూ..కారణం ఏంటంటే.. ఈ ప్రాజెక్ట్‌ను ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ నమూనాలో చేపడుతున్నారు. అంటే డిజైన్, సేకరణ, నిర్మాణం అంతా ఒకే కాంట్రాక్టర్ పర్యవేక్షణలో వేగంగా జరుగుతుంది. ఇందులో భాగంగా మొత్తం 1,504 జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ యూనిట్లను నిర్మిస్తారు. ఇవి గ్రౌండ్ ప్లస్ 9 నుండి గ్రౌండ్ ప్లస్ 24 అంతస్తుల వరకు ఉండే 11 నివాస టవర్లలో విస్తరించి ఉంటాయి. వీటిలో ఉద్యోగుల స్థాయిని బట్టి క్వార్టర్లు ఉంటాయి. ఈ నివాస సముదాయంలో డబుల్ బేస్‌మెంట్ పార్కింగ్, విద్యుత్ సబ్‌స్టేషన్లు, భూగర్భ సంప్, మురుగునీటి శుద్ధి కర్మాగారం సేంద్రీయ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్, ల్యాండ్‌స్కేపింగ్, ప్రహరీ గోడలు, ఆధునిక సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ సౌకర్యాలు సమకూరనున్నాయి. ఒక సంస్థ లేదా రాజధాని దీర్ఘకాలిక ఉనికికి శాశ్వత నివాస మౌలిక సదుపాయాలు బలమైన సూచికగా నిలుస్తాయి. రూ. 1,000 కోట్లకు పైగా వెచ్చించి ఈ సముదాయాన్ని నిర్మించడం ద్వారా కేంద్రం అమరావతికి అండగా నిలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాజధాని మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇతర అనుమతులతో పాటు ఈ ప్రాజెక్ట్ మోదీ-చంద్రబాబు నాయుడుల మధ్య బలపడుతున్న కేంద్ర-రాష్ట్ర సమన్వయాన్ని ప్రతిబింబిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నేరుగా నిర్మిస్తున్న ఈ భారీ ఆస్తుల ద్వారా ఆంధ్రప్రదేశ్ శాశ్వత పరిపాలనా రాజధానిగా అమరావతి తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

# పెట్టుబడిదారులకు బిగ్ అలర్ట్

## ఈ కంపెనీ స్టాక్ మీద ఓ కన్నేసి ఉంచండి

## రూ. 15 వేల కోట్ల ఆర్డర్ వచ్చింది



భారత బహుళజాతి ఇంజనీరింగ్, నిర్మాణ దిగ్గజం లార్సెన్ టూబ్రో పశ్చిమాసియా ప్రాంతంలో ఒక భారీ ఆర్డర్‌ను దక్కించుకుంది. కంపెనీ అనుబంధ సంస్థ అయిన ఎల్‌డటీ ఎనర్జీ హైడ్రోకార్బన్ ఆఫ్‌షోర్ (ూజు౦ ఆఫ్‌షోర్) ప్రతిష్టాత్మక ఆఫ్‌షోర్ సంస్థ నుండి ఈ అల్ట్రా-మెగా కాంట్రాక్టును సాధించింది. కంపెనీ ఆర్డర్ వర్గీకరణ మార్గదర్శకాల ప్రకారం రూ. 15,000 కోట్లకు పైబడిన విలువ కలిగిన ప్రాజెక్ట్‌లను అల్ట్రా-మెగా ఆర్డర్‌గా పరిగణిస్తారు. స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన ఫైలింగ్‌లో.. ఈ ప్రాజెక్ట్‌లో మధ్యప్రాచ్యంలో అనేక ఆఫ్‌షోర్ ఇంధన సదుపాయాల అభివృద్ధి ఇమిడి ఉందని ఎల్‌డటీ అధికారికంగా ధృవీకరించింది.ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఒక కన్సార్టియం పద్ధతిలో చేపట్టనుండగా.. ఎల్‌డటీ ఎనర్జీ హైడ్రోకార్బన్ ఆఫ్‌షోర్ సంస్థ ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది. మొత్తం ప్రాజెక్ట్ రూపకల్పన, సమన్వయం, నిర్మాణ బాధ్యతలను ఎల్‌డటీ పర్యవేక్షిస్తుంది. ప్రధానంగా ఇంజనీరింగ్, సేకరణ, నిర్మాణం, సంస్థాపన, ప్రారంభించడం వంటి సమగ్ర సేవలను కంపెనీ అందించనుంది. ఇందులో భాగంగా కొత్త ఆఫ్‌షోర్ సౌకర్యాల నిర్మాణంతో పాటు.. ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సురక్షితంగా, ఆధునికంగా మార్చే అప్‌గ్రేడేషన్ పనులను కూడా ఎల్‌డటీ చేపట్టనుంది. ఆఫ్‌షోర్ ప్రాజెక్టులు అంటే సముద్రపు నీటి అడుగున లేదా ఒడ్డున చేపించే అత్యంత క్లిష్టమైన చమురు, గ్యాస్ ప్లాట్‌ఫారమ్‌లు, పైప్‌లైన్ నిర్మాణాలు. వాతావరణ పరిస్థితులు, సముద్రపు అలల తీవ్రత, పరికరాల రవాణా వంటి సవాళ్లు ఉండే ఈ ప్రాజెక్టులకు బలమైన సాంకేతిక పరిజ్ఞానం అవసరం. గత నాలుగు దశాబ్దాలుగా ఆఫ్‌షోర్ రంగంలో విస్తృత అనుభవం ఉన్న ఎల్‌డటీ, తమ అత్యాధునిక ఫ్యాబ్రికేషన్ యార్డులలో భారీ భాగాలను తయారు చేసి.. ప్రత్యేక నౌకల ద్వారా సముద్రంలోకి తీసుకెళ్లి అమర్చనుంది. శాశ్వత ప్లాట్‌ఫారమ్‌ల ఏర్పాటుతో పాటు పాత నిర్మాణాలను తొలగించే (డీకమిషనింగ్) సామర్థ్యం కూడా కంపెనీకి ఉంది. స్టాక్ మార్కెట్ టుడే.. నిర్ణయానికి ముందు అలర్ట్ అయిన ఇన్వెస్టర్లు.. లాభనష్టాల మధ్య సెన్సెక్స్, నిఫ్టీ.. ఈ ప్రాజెక్ట్ సాధనపై ఎల్‌డటీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్. సుబ్రమణ్యన్ హర్షం వ్యక్తం చేశారు.ూాణచీూజ ఆఫ్‌షోర్ నుండి వచ్చిన ఈ ఆర్డర్ ఎల్‌డటీ ఇంజనీరింగ్ నైపుణ్యం, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసే సామర్థ్యంపై కస్టమర్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. యూఏఈ ఇంధన అవసరాలకు అనుగుణంగా సుస్థిరమైన, ఆధునిక ఆఫ్‌షోర్ పరిష్కారాలను అందించడానికి తమ కంపెనీ కట్టుబడి ఉందన్నారు. సుమారు 32 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎల్‌డటీకి ఈ రూ. 15 వేల కోట్ల ఆర్డర్ రాబోయే సంవత్సరాల్లో ఆదాయ భద్రతను, ఆర్డర్ బుక్‌కు మరింత బలాన్ని చేకూర్చనుంది. ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల నిర్వహణలో వాతావరణం, ముడిసరుకుల ధరల హెచ్చుతగ్గుల వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఆర్డర్ సాధించడం కంపెనీ అంతర్జాతీయ ప్రాబల్యాన్ని మరోసారి నిరూపించింది.

## సినిమా ఫలితాలను ముందుగా అంచనా వేయలేం..

## 'కంగువ' డిజాస్టర్‌పై స్పందించిన సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన కెరీర్‌లో ఎదురైన బిగ్గెస్ట్ సెట్‌బ్యాక్స్ మరియు విజయాల గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'కంగువ' సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంపై ఆయన స్పందించారు. సినిమా రంగంలో ఫలితాలను ఎప్పుడూ ముందుగా అంచనా వేయలేమని తెలిపిన సూర్య. ఇండస్ట్రీలో 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నానని పేర్కొన్నారు. సినిమా ఫలితాల గురించి వివరిస్తూ.. ఒక చిత్రం కోసం దాదాపు 200 రోజులకు పైగా, అర్ధ సంవత్సరం పాటు ఎంతో కష్టపడి విశ్వాసంతో పని చేసినప్పటికీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. అదే సమయంలో కేవలం 45 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న మరో సినిమా ఆ సంవత్సరపు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని అన్నారు. 'కంగువ' చిత్రం భారీ బజ్ మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా, ఆ తర్వాత ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'కరుప్పు' సినిమా సూర్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదే ఇంటర్వ్యూలో లోకేష్ కనగరాజ్ సినిమా యూనివర్స్‌లోని మోస్ట్ అవేటెడ్ రోలెక్స్ పాత్ర గురించి కూడా సూర్య క్లారిటీ ఇచ్చారు. రోలెక్స్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై తనకు కూడా స్పష్టత లేదని, లోకేష్ ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమాతో పాటు 'విక్రమ్ 2' పనులతో బిజీగా ఉన్నారని తెలిపారు. అయితే లోకేష్ మాత్రం ఇంటర్వ్యూలలో రోలెక్స్ స్క్రిప్ట్ రాస్తున్నానని చెబుతున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు 'ఆవేశం' దర్శకుడు జీతు మాధవన్ దర్శకత్వంలో తన హోమ్ ప్రొడక్షన్‌లో తెరకెక్కిన సినిమా షూటింగ్ నిన్ననే పూర్తయిందని, ఈ సినిమా ఈ ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు రానుందని సూర్య అధికారికంగా ప్రకటించారు.

## 'మిర్జాపూర్' మూవీ నుంచి క్రేజీ ర్యాప్ సాంగ్.. 'దో నంబరీ' పాట విన్నారా!

ఓటీటీలో భారీ క్రేజ్ సంపాదించుకున్న పాపులర్ ఫ్రాంచైజ్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 'మిర్జాపూర్ ది మూవీ' నుంచి మేకర్స్ ఒక క్రేజీ మాస్ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. 'దో నంబరీ' పేరుతో వచ్చిన ఈ హై-వోల్టేజ్ సాంగ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. ఈ పాటను ప్రముఖ ర్యాపర్ దండా నియోలీవాలా ఆలపించడమే కాకుండా స్వయంగా సాహిత్యాన్ని అందించి, స్వరపరిచారు. 'బందే నంబర్ 1 కే.. ధంధే దో నంబరీ' అంటూ సాగే లిరిక్స్, ఊరమాస్ బీట్స్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4, 2026 న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల కానుంది. మరోవైపు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మిర్జాపూర్ ది మూవీ' ఆఫీషియల్ ట్రైలర్ ఈ నెల ఆగస్టు 11న విడుదల కానుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, అమెజాన్ ఎంజిఎమ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను అభినయ్ పండిట్ సినిమాటోగ్రఫీతో, మెహ్రాన్ ఎడిటింగ్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్నారు.



## గచ్చిబౌలిలో చార్మినార్ సెటప్.. ప్రభాస్ ఫౌజీ షూటింగ్‌కు సాలిడ్ ప్లాన్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి--లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటీవల సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాటికి నిర్మాతలు ఇప్పటికే చెక్ పెట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.



## ఎప్పటికైనా ఆ తెలుగు స్టార్ హీరో సినిమాలో నటించాలన్నది నా కోరిక.. మనసులో మాట బయటపెట్టిన లయ

సీనియర్ హీరోయిన్ లయ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సావిత్రి, సౌందర్య తర్వాత తెలుగులో హోమ్లీ హీరోయిన్ గా లయ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా తెలుగులో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది లయ. తనదైన అందం, సహజ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుందీ అందాల తార. అయితే పెళ్లి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమైంది లయ. భర్తతో కలిసి విదేశాల్లో సెటిలైపోయింది. అయితే ఇప్పుడు పిల్లలు పెరిగి పెద్ద వారవ్వడంతో మళ్లీ సినిమా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిందీ ముద్దుగుమ్మ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేసింది లయ. ఇక ఈ ఏడాది శివాజీతో కలిసి సాంప్రదాయనీ సుప్పిని శుద్ధపూసని అనే సినిమాలో లీడ్ రోల్ చేసింది. రీసెంట్ గా జగపతిబాబుతో కలిసి వదలా, అలాగే శ్రీకాంత్ తో కలిసి మిస్టర్ మిడిల్ క్లాస్ అనే సినిమాల్లో లీడ్ హీరోయిన్ గా చేసింది. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో లయకు కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఆమె చేసిన నాలుగు సినిమాలన్నీ కమర్షియల్ గా విజయం సాధించలేకపోయాయి. దీంతో రీఎంట్రీలో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తోందీ అందాల తార.

ఇదిలా ఉంటే తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి నటించింది లయ. బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఆమెకు మాత్రం మెగాస్టార్ చిరంజీవి సినిమాలో చేయాలన్న కల కలగానే మిగిలిపోయిందట. ఇదే విషయంపై ఇక ఇంటర్వ్యూలో మాట్లాడిన లయ.. 'ఒక్కొక్కరు ఒక్కో స్టేజ్ నుంచి వస్తారు. హీరోయిన్‌గా రాణిస్తారు. స్టార్‌గా ఎదుగుతారు. సక్సెస్‌ని బట్టి వారి రేంజ్ పెరుగుతూ ఉంటుంది. నేను కూడా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాను. ఒక స్టేజ్‌కి వచ్చాక మరో స్టేజ్‌కి వెళ్లాలనుకుంటాం. నా సినిమా కెరీర్ లో చాలా మంది హీరోలతో నటించాను. కానీ మెగాస్టార్ చిరంజీవితో కలిసి వర్క్ చేసే అవకాశం రాలేదు. ఆయనతో సినిమా చేయాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. కానీ ఇప్పటివరకు ఆ కోరిక తీరలేదు. చిరంజీవితో సినిమా చేయలేకపోయాననే వెలితి అలానే ఉండిపోయింది. ఆ అసంతృప్తి ఇప్పటికీ ఫీలవుతుంటాను. కనీసం సెకెండ్ ఇన్నింగ్స్ లోనైనా ఆయనతో సినిమా చేసే అవకాశం వస్తే బాగుండు' అని చెప్పుకొచ్చారు లయ. ప్రస్తుతం ఈ సీనియర్ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. మరి మెగాస్టార్ తో నటించే ఛాన్స్ లయకు ఎప్పుడు వస్తుందో చూడాలి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.